అమృతకిరణ్ కథల పోటీలో ప్రథమ బహుమతి (రూ. 2,000/-) పొందిన కథ

# పాత పుస్తకాలు

- కోరుకొండ సత్యానంద్

అర్థరాత్రి దాటింది.

చదువుతూనే ఉన్నాను. ఇంకా అరవై పేజీలు నిదానంగా - నిశితంగా - పరిశీలనగా చదివి పూర్తి చేయడానికి ఇంకా గంటన్నర పట్టొచ్చు. ఈ పుస్తకం కూడా చదివేస్తే 'అతను' రాసిన ఇరవై రెండు పుస్తకాలూ చదివేసినట్టే.

అతను - పాపులర్ రచయిత.

నెల్లాళ్ల క్రితం వచ్చేడు మా ఊరికి. సభ ఇంకా ప్రారంభం కాలేదు. అతనింకా వేదికనెక్కలేదు. అభిమానులు, మా ఊళ్ళో నాలాంటి చిన్న చిన్న రచయితలు చాలా మంది మూగి ఉన్నారు అతని చుట్టూ. నేనూ వెళ్ళాను. అయిదు నిముషాలు పట్టింది - అతన్తో మాట్లాడ్డానికి. పేరు చెప్పాను. గుర్తుపట్టాడు. రెండు మాటలు మాట్లాడాడు. భుజం తట్టేడు.

అతన్నెవరో పిలిచారు. అటువైపుకి కదిలాడు. వెనుక చాలామంది. వాళ్ళ వెనుక నేను. నాకు రెండో వరుసలో సీటు దొరికింది - అతని వెనుక వెళ్ళడం వల్ల నేను వెనక్కి తిరిగి చూసాను. కళాకేంద్రం అంతా నిండిపోయింది.

సభ ప్రారంభమైంది. కరచాలనాలు, దండలు బొకేలు. పుర ప్రముఖుల మధ్య అతని ముందు కొందరు ప్రసంగించారు. (దయఉంచి) పెద్దగా బోరుకొట్టలేదు. తర్వాత - అతను మైకు పట్టుకున్నాడు. ఫోటో గ్రాఫర్ మధ్యలో కొచ్చేడు. ఆఖర్న రమ్మన్నాడు. పోజిస్తే మాట్లాడే మూడు పోతుందన్నాడు. ఫోటోగ్రాఫర్‌కి తప్పుకోక తప్పలేదు.

హాలంతా నిశ్శబ్దం నిండింది. నేను సర్దుక్కూర్చున్నాను. మెదడుని, మనసుని - కళ్ళని, చెవుల్ని అనుసంధానించాను.

అతను మొదల్పెట్టేడు. తెలుగు సాహిత్యంలో మొదటి కథ, మొదటి నవల అని సాగదీయలేదు. పాతకాలం రచయితల, కవుల పేర్లు - వాళ్ళ రచనలు, వివరణల ఏకరువు పెట్టలేదు. తనెలా రాస్తున్నాడో చెప్పాడు. ఈ రోజుల్లో ఎలా రాయాలో చెప్పాడు. తన టెక్నిక్‌ని వివరించేడు. ఫిక్షన్, ఫాంటసీలను వివరించేడు. తేడా చెప్పాడు. శైలి, శిల్పం గురించి కొద్దిగా చెప్పేడు. శిల్పం గురించి గతంలో కూడా ఎవరూ పెద్దగా చెప్పలేక పోయారన్నాడు.

తర్వాత....

తన పుస్తకాల (నవలల) గురించి చెప్పాడు. పబ్లిషర్ల గురించి చెప్పాడు. ఎడిటర్ల గురించి చెప్పాడు. పాఠకుల నాడి గురించి చెప్పాడు. రాసేవాడు తెలివైనవాడు కానక్కర్లేదన్నాడు. తెలివైన వాడనుకొనేలా రాస్తే చాలన్నాడు. అది మాత్రం చాలా ముఖ్యం అన్నాడు. అందుకు చాలా 'కృషి' ఉండాలట. ఇన్ఫర్మేషన్, ఇన్‌వెస్టిగేషన్ కావాలట.

వేదిక మీద అతని ప్రవర్తన చూసాను. చలాకీగా ఉన్నాడు. కాన్ఫిడెంట్‌గా ఉన్నాడు. గర్వం లేదు. ఫ్రీగా మాట్లాడేడు. రెండు కథలు చెప్పేడు. అవి ఎలా రాస్తే బాగుంటాయో, ఎలా రాస్తే బాగుండవో చెప్పాడు. ఎవరూ అతన్ని మెచ్చుకోకుండా ఉండలేక పోయారు.

నేనైతే మరీను.

ఆఖర్న ఆహూతుల ముఖాముఖీ ప్రశ్నలు. అతని సమాధానాలు. గంట కేటాయిస్తానన్నాడు. అందరూ కూర్చోగలిగితే ఇంకా ఉంటానన్నాడు. చాలా ఏక్టివ్‌గా పార్టిసిపేట్ చేశారందరూ. నేను మాత్రం నోరు విప్పలేదు. చెవులు రిక్కించి విన్నాను. కళ్ళప్పగించి చూసాను.

అడిగిన వాటికి సమాధానాలు చెప్పాడు. బాగా కొన్ని విమర్శల్ని సూటిగా ఎదుర్కొన్నాడు. ఘాటుగా రిప్లైలిచ్చాడు. తన గురించి ఏమీ దాచుకోలేదు. డబ్బు గురించి రాస్తున్నానన్నాడు. తను సంఘ సంస్కర్తను కాదన్నాడు. ఎడిటర్లు కోరిన మీదట రాస్తున్నానన్నాడు. పాఠకులు ఆదరిస్తుంటే రాస్తున్నాడట. వద్దన్న రోజున రిటైర్ అవుతాడట. సామాజిక స్పృహ - అదేమిటన్నాడు. అది రచయితలకే కాదు - అందరికీ ఉండాలన్నాడు. కాపీ కొట్టి రాసే అవసరం తనకి లేదన్నాడు. తను కాపీ కొట్టి రాసినా ఎవరూ గుర్తుపట్టలేరన్నాడు. తనేదైనా రాయగలనన్నాడు. కానీ ఇప్పుడు కావల్సినవి ఇవే అన్నాడు. ఇలాగే రాయాలన్నాడు. తను నమ్మింది నిజం అన్నాడు. అందుకే తనకింత ఆదరణ వచ్చిందన్నాడు.

అలా చాలాసేపు. చాలా ఆసక్తిగా సాగింది. మోస్ట్ ఇన్ఫర్మేటివ్ - ముఖ్యంగా రాసేవాళ్ళకి. సభ పూర్తయ్యాక కూడా హాలంతా గంభీరమైన నిశ్శబ్దం.

నా మెదడులో మాత్రం ఆలోచనలు!


❄ ❄ ❄

లెండింగ్ లైబ్రరీకి వెళ్ళాను. పుస్తకం తర్వాత పుస్తకం ఇంటికి తెచ్చాను. ఒకటీ రెండు రోజులకో పుస్తకం. స్పీడుగా చదివేవాణ్ణి. మళ్ళీ వెనక్కి వచ్చేవాడిని. కొన్ని పేజీలైతే రెండు మూడు సార్లు కొన్ని వాక్యాలైతే పదీ పన్నెండు సార్లు రెండు పుస్తకాలైతే రెండేసి సార్లు.

కొన్ని చోట్ల 'కట్రాట' అయ్యాను. 'విచలితుణ్ణి' అయ్యాను. దవడ కండరాలు బిగుసుకొనేవి. ఎక్కడో ఏదో 'కదలిక'. 'అంతర్చక్షువు' ఏదో గొణిగేది. గుండెలో 'వాక్యూమ్'.

ఇదే ఆఖరు పుస్తకం. ఇరవై రెండోది. ఇరవై మూడోది సీరియల్‌గా వస్తుంది. పుస్తకంగా రాబోతుంది. రాత్రి రెండయ్యేసరికి పుస్తకం పూర్తయ్యింది. పుస్తకాన్ని మూసేను - నిద్రరాలేదు. నీరసం కూడా రాలేదు. ఆలోచనలు మాత్రం ముసురుతున్నాయి.

అతను చాలా తెలివైన వాడు. డబ్బు


పాత
కొత్త

# డిస్మిస్

"ప్యూన్‌ని ఎందుకు డిస్మిస్ చేశారండి?" అడిగాడు వంశీ.

"లాంగ్‌బెల్ అరగంట ముందే కొడ్తానని పిల్లలందరి వద్ద తలొక రూపాయి లంచం తీసుకున్నాడట!' చెప్పాడు హెడ్ మాష్టరు.

-పి.మురళీకృష్ణ,
హైదరాబాద్.

గురించి రాస్తున్నానని చెప్తే చెప్పుండొచ్చు. కానీ అతను చాలా కష్టపడి రాస్తున్నాడు. ఎంతో కృషి ఉంది అతనిలో. అతనికి ప్రతీదీ తెలుసు. తెలుసుకుంటాడు.

... ఫోబియా, ఫోరెన్సిక్, కేన్సర్, ఇవల్యూషన్, రివల్యూషన్, పీనల్ కోడ్, పీపుల్స్‌వార్, హార్ట్, కృష్ణశాస్త్రి, బ్రెయిన్, తిలక్, ల్యుకేమియా, బుచ్చిబాబు, పాలిటిక్స్, చేతనానంద్, రష్దీ, రవి శంకర్, మలహరి, మాల్వార్, వరాళి, గ్రహాలు, పురాణాలు, స్పేస్, శాండీ, శాటిలైట్స్, వేదాంతం, వెరోనికా బ్లమే, కాక్టెయిల్, వీణ, ఎర్త్‌క్వేక్, సితారు, సినిమా ఫీల్డు, కిలింగ్ ఆల్‌డ్రిచ్, రిషభం, గిరూరు, గొబ్బిళ్ళ పాట, నాట్యం, నట్స్, కృంతన్, స్కిజోఫ్రెనిక్....

అతను కోట్ చేసే విధానానికి, ఇంటర్ ప్రిట్ చేసే పద్ధతికి - కదిలిపోయాను, పొంగిపోయాను, ఆశ్చర్యపోయాను, విస్తుపోయాను, ఉక్కిరి బిక్కిరైపోయాను. ఉరేసుకొని చచ్చిపోవాలనుకున్నాను.

అతనిది బ్రెయిన్ కాదు. ఓషన్ కాదు అంతకన్నా గొప్పది. పెద్దది. ఒప్పుకోక తప్పదు.

అతను చాలా గొప్పవాడు!

.... ......

..........

అంత గొప్పగా నేను రాయలేనా, రాయగలనా, రాయగలనేమో, ప్రయత్నిస్తే!

.... ప్రయత్నిస్తే...?

❋ ❋ ❋

ఆలోచించేను. తల బ్రద్దలు కొట్టుకున్నాను. చాలా ఆలోచనలొచ్చేయి. కొన్ని ఆలోచనలు కార్యరూపం దాల్చాయి. ఎక్కడెక్కడో తిరిగాను. ఎవరెవర్నో కలిసాను. ఏమిటేమిటో అడిగాను. ఎన్నెన్నో నోట్ చేసుకున్నాను.

కొన్నాళ్ళకి కాగితాలు ముందేసుకున్నాను. రేనాల్డ్స్ అందుకున్నాను. రాయడం మొదలు పెట్టేను. రాస్తున్నప్పుడు -- గింజుకున్నాను. తల కొట్టుకున్నాను. నిద్రమానుకున్నాను. తిండి కూడా తగ్గించేసుకున్నాను. ఆఫీసుకి డుమ్మాలు కొట్టేను.

ప్రయత్నం ఆగలేదు. కొనసాగిపోతుంది. కాగితాలు నిండిపోతున్నాయి. చాలా చిరిగిపోతున్నాయి. రీఫిల్స్ అయిపోతున్నాయి. కుడిచేతి వ్రేళ్ళు నొప్పి పుట్టిస్తున్నాయి. కాలం సాగిపోతుంది. కలం సాగిపోతుంది.

అయినా ఏదీ పూర్తికాలేదు. ఒక్క పుస్తకమూ (నవల) తయారు కాలేదు. అయినా నేనాగలేదు. మరికొన్ని పుస్తకాలు తెచ్చాను. అతనివి కావు. మరొకరివి. చకచకా రాసేవాళ్ళవి. చాకచక్యంగా రాసేవాళ్ళవి. ఒకేసారి అన్ని పత్రికల్లోనూ రాసేవాళ్ళవి. మళ్ళీ వారం కోసం పాఠకులు తహ తహలాడుతూ ఎదురు చూసేలా - రాసేవాళ్ళవి.

అవి చదివాక కూడా అంతే. వాళ్ళలా రాయడం నాకు అసంభవమే అన్పించింది. అన్ని తెలివి తేటలు నాకు లేవు. అంత సమర్థత నాకు లేదు. అది రాదు. ఏదో నా మెదడుకు అందడం లేదు. అందుకోడానికి ఎగురుతున్నాను. ఎగబ్రాకుతున్నాను. అయినా పడిపోతూనే ఉన్నాను. జారిపోతూనే ఉన్నాను.

❋ ❋ ❋

" ఈ మధ్య నీ కథలు రావడం లేదేమిటి?'

".........."

"రాయడం లేదా?"

"రా...స్తున్నా...ను"

"పంపడం లేదా? పత్రికలు వేసుకోవడం లేదా?"

తల అదోలా ఊపాను. అతనికేం అర్థమయ్యిందో..." రాయడం మానకు. మంచి కథల్ని ఆదరించే పత్రికలు ఉన్నాయి. పాఠకులూ ఉన్నారు."

"నేను... మంచి కథలు... రాస్తానా?"

" అదేమిటి? నువ్వు రాసిన కథల్లో మంచివి కూడా ఉన్నాయి కదా? నీ కథలు కొన్ని చాలా బాగున్నాయి. ఊపిరి బిగబట్టించవు కానీ, మనసుని తాకుతాయి. ఆలోచింపజేస్తాయి."

పొగడ్త... భరించలేకపోతున్నాను. జీర్ణించుకోలేకపోతున్నాను.

"నీ శైలి బాగుంటుంది. పాత పత్రికలో నీ కథ కన్పించింది. 'గుండెలో చోటుంచు' చదివాను. కదిలిపోయానంటే నమ్ము. పాత్రలచేత కథ చెప్పించే టెక్నిక్ ఆ కథకు ఎస్సెట్... అంతకు ముందోసారి చదివిందే. అయినా మళ్ళీ చదివాను."

"........"

"ఏమిటీ, మాట్లాడ్డం లేదు?"

"...నవలలు. రాద్దామనుకుంటున్నాను."

"మంచిది. మంచివి రాయి"


"అదే ప్రయత్నం ఈ మధ్య"

"బాగా చదువు ముందు"

"చదివాను..."

"ఏం చదివావు..."

## పరిచయం · కోరుకొండ సత్యానంద్



పుట్టింది బలభద్రపురం (తూర్పుగోదావరి జిల్లా) 1957లో.
పుట్టిన వెంటనే వెళ్ళి-
పెరిగింది, ఎమ్మెస్సీ వరకూ చదివింది,
తొమ్మిదేళ్ళు ఉద్యోగం చేసింది విశాఖపట్నంలో.
నాకు స్ఫూర్తినిచ్చే యారాడ కొండగాలి, షిప్‌యార్డు కాలనీలను
వదలి- ప్రస్తుతం ఉద్యోగరీత్యా రాజమండ్రిలో ఉంటున్నాను.
కథలు రాయడం మొదలు పెట్టింది- 1978లో.
రాసిన కథలు లెక్కబెట్టలేదు గానీ వివిధ పత్రికల్లో
ఇప్పటివరకూ అచ్చయినవి 162. వాటిలో బహుమతులు పొందిన కథలు పదివరకూ ఉన్నాయి.
"ఆవేశం కంటే ఆలోచన - కథ కంటే కథనం ముఖ్య" మని నా అభిప్రాయం.
కథలు రాయడానికి బుద్ధిపుట్టనప్పుడు 'సత్యానంద్' పేర కార్టూన్లేయడం సరదా.
కథలూ, కార్టూన్లూ పత్రికలకు పంపే ముందు చదివి అమూల్యాభిప్రాయాల్ని అందించే ప్రియమిత్రుడు శ్రీ ధన్వంత్రికి - ప్రథమ బహుమతినిచ్చి ప్రోత్సహించిన 'అమృత్ కిరణ్' సంపాదక వర్గానికి కృతజ్ఞతలు.

మీ
**కోరుకొండ సత్యానంద్**
86-7-7 తిలక్ రోడ్, రాజమండ్రి- 533 103.

చెప్పాను.

"అలాంటివి రాస్తావా నువ్వు?"

నావైపదోలాంటి చూపు.

❇ ❇ ❇

అలా మాట్లాడి, ఆఖర్న అలా చూసిన తను నాకు మంచి మిత్రుడు. అయినా అతనిందాక ందుకలా చూసాడు. అతను నన్ను వెక్కిరించాడా. ను అలాంటి పుస్తకాలు రాయలేననా అతని ఉద్దేశం. లాంటివి రాయడం చాలా కష్టమనా అతని అభి యం.

ఇంతకాలం నేనేం చేసాను. ఏదో సాధించినట్లు ందుకు ఫీలయ్యాను. అయినా అప్పుడే హాయిగా ండేది. గర్వంగా ఉండేది. ధీమాగా ఉండేది. కథ ర్తయ్యాక ఎంతో రిలీఫ్‌గా ఉండేది. ఆనందంగా ండేది. ఇప్పుడేమిటి ఈ అసంతృప్తి. అలజడి. ఇప్పుడు నేం చేయాలి. ఏం రాయాలి.

అతననుకున్నట్టు నేను రాయడం కష్టమే - గితాలు. రీఫిల్స్ ఎన్నో అయిపోయాక నాకూ అలాగే పించింది.

ఇకముందు రాయాలా. వద్దా. అసలు నేను యగలనా లేదా ఊహుం రాయలేను. ఏం రాస్తాను. నా హం. ఇదేమిటి, కాగితాల్ని చూస్తే భయం వేస్తుంది పేపరోఫోబియా.

కలం పట్టుకుంటే చేయి వణికి తుందేమిటి - స్కిజోఫ్రెనిక్ అబ్‌నార్మల్ ఆర్మ్. డేమిటి మొద్దు బారిపోతుంది - స్పెక్ట్రల్ అన్ జువల్ సెరిబ్రోసిస్. రక్తంలో ఏమిటీ అలజడి - స్కులర్ ఫ్లోయింగ్ త్రాంబోసిస్. నాలుకేమిటి తడారి తుంది - టంగో ప్లాస్మోకైనసిస్. చెవులేమిటి వినలేక తున్నాయి - ఇయర్ డ్రమ్ పారలల్ పారలైజేషన్. న్ని వైపులా దారులు మూసుకు పోయినట్లనిపిస్తు దేమిటి - క్లోజ్‌డ్ ఇన్‌క్లినేషనా. అంతా గందరగోళంగా ందేమిటి- స్పేస్ ఇంట్రాసెల్యులార్ విక్టిమైజేషన్!

అలసిపోయాను!

ఒరిగిపోయాను!!

❇ ❇ ❇

"ఇవి చదువు"

"ఏమిటివి? ఎవరివి?"

"వీళ్ళు ట్రెండ్ సెట్టర్లు కారు. ఇన్వెస్టిగేటర్లు లేకాదు"

"ఇవి చదివితే ప్రేరణ కలుగుతుందా? నా నికి జీవం వస్తుందా? జనం చదువుతారంటావా?"

చిన్న నవ్వు...

"ముందు చదువు. పాత పుస్తకాలని కొట్టిపారేయకు. ఇలాంటి రచనలు లేక పాఠకులు అల్లల్లాడుతున్నారు. రాసేవాళ్ళు లేక అందుతున్నవే చదువుతున్నారు. కనిపించేవే రాయి. కన్పించేలా రాయి. ఆవేదనతో రాయి. ఆలోచనతో రాయి. చేయగలిగే పరిష్కారంతో రాయి. నమ్మగలిగేలా రాయి. నమ్మకాన్ని కలిగిస్తూ రాయి. ఏవేవో పుస్తకాలు చూసి కాదు - మనుష్యుల్ని చూసిరాయి. పరిశీలించి రాయి. వాళ్ళు సాహిత్యంలో సజీవంగా అమరేలా రాయి. సజీవ పాత్రల్ని ఆవిష్కరింపజేయి. ఇవన్నీ అలా రాసినవే. ఒక్కటి రాసి చూడు. పాఠకులకు అందించి చూడు. కదిలిపోతారు. వాళ్ళ గుండెలు కరిగిపోతాయి. చదివిన వాళ్ళ ఆలోచనలు మారకపోయినా క్రూరమైన ఆలోచనలు మాత్రం రావు. మారిపోకపోయినా కనీసం దిగజారి పోకుండానైనా ఉంటారు. సీజనల్ రచయితలకు అన్ సీజన్ వస్తుంది. ఎప్పుడూ ఉండేవాళ్ళు వీళ్ళే. వీళ్ళ జాబితాలో వందలు వేలు ఉండరు. దశాబ్దానికి ఒకరో, ఇద్దరో నిలబడతారేమో వీళ్ళ ప్రక్కన మిగతా వాళ్ళెవ్వరూ కన్పించరు. చరిత్రలో కన్పించని కొందరి వెనుక ఇప్పుడే కన్పించని 'ఘోస్ట్'లు కొందరు. సెన్సేషన్ కాదు. సోషల్ సెన్స్ కావాలి. అది వీళ్ళకుంది. వీళ్ళకే ఉంది...

... అంతరిక్షంలో ఎలా నడవాలో చెప్పేది శాస్త్రజ్ఞులు. నడిచి చూపించేదీ వాళ్ళే. భవిష్యత్తులో సామాన్యులు కూడా నడిస్తే వాళ్ళకా నడక నేర్పేదీ వాళ్ళే. రచయితలు మాత్రం కాదు. వాటికి పుస్తకాలున్నాయి. అవసరమైన వాళ్ళు చదువుతారు. ఖగోళ శాస్త్రం, వైద్య శాస్త్రం, జంతు శాస్త్రం... ఇలాంటి శాస్త్రాలు రచయితలు చెప్పక్కర్లేదు. మీరంత కష్టపడక్కరలేదు. చెప్పినా - అన్నీ పోగుచేసి మూటకట్టి ఇంత వరకూ జరగనివి ఎలా జరుగుతాయో ఊహించి, విషం కలిపి విదిలించక్కర్లేదు. సమాజంలో ఎలా నడవాలో చెప్పండి. సమస్యలు ఎలా ఎదుర్కోవాలో చెప్పండి. తెలివి తేటల్తో ఎలా డిస్ట్రక్ట్ చేయాలో తెలివిగా చెప్పకండి. విద్రోహాలు విధ్వంసం చేస్తే అదెంత తెలివిగా చేయబడిందో వివరంగా మీ రచనల్లో చొప్పించకండి. దానికి ఇన్వెస్టిగేషన్ అని పేరు పెట్టకండి....

వాక్ప్రవాహం సాగిపోతుంది. సాగిపోతూనే ఉంది. చాలాసేపు.

❇ ❇ ❇

నా ఎదురుగా నలిగిన పుస్తకాలు, అట్టలు చిరిగిన పుస్తకాలు, అట్టలు లేని పుస్తకాలు, పాత పుస్తకాలు.

ఆ మాటలు నిజాలేనా. నమ్మాలా, వద్దా. అందుకే వాటిని అందుకున్నాను. చదవడం మొదలు పెట్టేను. ఒక్కొక్కటీ పూర్తి చేస్తున్నాను.

**పుస్తకం - పుస్తకానికి ఒక్కో మబ్బు విడిపోతోంది. మెదడుకు అవసరమైనదేదో అందుతోంది ఏదో వెలుగు. క్రమక్రమంగా పెరుగుతోంది. దారి చూపిస్తోంది. కాలానికి కదలిక వచ్చింది. కలం గళానికి గొంతు వస్తోంది!** ★

కొరుకొండ సత్యానంద్
సెంట్రల్ వేర్ హౌస్,
స్పిన్నింగ్ మిల్స్ పోస్ట్,
రాజమండ్రి - 533 106.

## గృహ ప్రవేశం



'1942 ఏ లవ్ స్టోరీ-- తో అందరి దృష్టిలోకి వచ్చిన మనీషా కొయిరాలాకి 'బాంబే-- సినిమా తెచ్చిన గుర్తింపు చెప్పనవసరమే లేదు.

తన సినిమా కెరీర్ మంచి ఉత్సాహంగా ఉన్న ఈ సమయంలోనే మనీషా కొత్త ఇంట్లోకి మారిందిప్పుడు.

నూతన గృహ ప్రవేశం మనీషా కెరీర్ మరింత నూతనత్వాన్ని కలిగిస్తుందేమో చూడాలి!

-మౌర్య.